# పెన్ పవర్

11th Anniversary — 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 102 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కడప | గురువారం 18 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :102 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED :KADAPA | THU 18 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# వచ్చే జనవరి నుంచి జిల్లాల్లో సీఎం చంద్రబాబు ఆకస్మిక తనిఖీలు

- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఇకపై జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని వెల్లడి
- మూడు నెలల్లో పట్టణాల్లో మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఆదేశం
- తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం
- వచ్చే త్రైమాసికానికి జీరో గ్రీవెన్సులు లక్ష్యంగా పనిచేయాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఏమాత్రం జాప్యం సహించేది లేదని, 'జీరో టాలరెన్స్' విధానంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారుల పనితీరును పరిశీలించేందుకు జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని ఆయన హెచ్చరించారు.కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖలో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయో విశ్లేషణ చేసి, పాలనను మెరుగుపరచాలన్నారు. గ్రీవెన్సులు తక్కువగా వస్తేనే పాలన బాగున్నట్లు లెక్క అని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే త్రైమాసికానికి 'జీరో గ్రీవెన్సుల'ను లక్ష్యంగా నిర్దేశించారు.రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలను రాబోయే మూడు నెలల్లోగా పూర్తిగా శుభ్రపరిచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే జలవనరుల శాఖ వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. నీటి భద్రత గురించి మాట్లాడుతున్న తరుణంలో ప్రజలకు తాగునీటి కష్టాలు ఉండకూడదని చంద్రబాబు తేల్చిచెప్పారు.



# పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదు...

## మెడికల్ కాలేజీలపై క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

- పీపీపీ విధానంలో నిర్మించినా మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని వెల్లడి
- విమర్శలకు భయపడబోమని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- రుషికొండ ప్యాలెస్‌పై రూ.500 కోట్లు వృధా చేశారని ఆరోపణ
- గత ప్రభుత్వ అనాలోచిత విధానాలతో రాష్ట్రం అప్పులపాలైందని వెల్లడి
- సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్న చంద్రబాబు

వివరాలు 2లో..





# పులివెందులలో జగన్‌కు ఎదురుదెబ్బ..

## టీడీపీలో చేరిన అనుచరుడు

- వందలాది కార్యకర్తలతో టీడీపీలో చేరిన చంద్రశేఖర్ రెడ్డి
- బీటెక్ రవి సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ శ్రేణులు
- ఆందోళనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు

**పెన్ పవర్ డెస్క్:**సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి వలసల బెడద కొనసాగుతోంది. తాజాగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అనుచరుడు, వైసీపీ నేత చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) తన అనుచరులతో కలిసి తెలుగు దేశం పార్టీలో చేరారు.పులివెందుల నియోజక వర్గంలోని వేంపల్లిలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. వందలాది మంది వైసీపీ కార్యకర్తలతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వివరాలు 2లో..

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

- కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్
- గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే 'అడవి తల్లి బాట'కు అధిక ప్రాధాన్యం
- 'పల్లె పండుగ 1.0' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం
- ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత




**పెన్ పవర్ డెస్క్:**కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయి లో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయా లని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చా రు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారు లకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందన లు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు.ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు.మారుమూల గిరిజన గ్రామాలకు

వివరాలు 2లో..

# క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది



- మహిళా క్రికెటర్ శ్రీచరణికి ఏపీ ప్రభుత్వం అండ
- శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్ అందించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ నిర్ణయంపై నారా భువనేశ్వరి హర్షం
- మహిళల వన్డే ప్రపంచకప్‌లో శ్రీచరణి అద్భుత ప్రదర్శన
- ప్రతిభావంతులను గౌరవించడంలో ఏపీ ముందుంటుందని వ్యాఖ్య
- శ్రీచరణి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

వివరాలు 2లో..

# 16 మంది మావోల అరెస్ట్... మావోయిస్టు పార్టీ కీలక లేఖ

- ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది అరెస్ట్
- అరెస్టులకు ఖండించిన మావోయిస్టు పార్టీ
- అధికార ప్రతినిధి జగన్ పేరుతో మావోయిస్టుల లేఖ



**పెన్ పవర్ డెస్క్:**ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో

వివరాలు 2లో..

# ఒబెరాయ్ హోటల్‌కు రూ.3 వేల కోట్ల టీటీడీ భూమి..

## భూమన సంచలన ఆరోపణలు

- చంద్రబాబు ప్రభుత్వం స్వామివారికి తీరని ద్రోహం చేసిందన్న భూమన
- లీజు మాఫీ చేసి ప్రైవేటు సంస్థకు దోచిపెట్టారని ఆరోపణ
- ఎర్రచందనం చెట్లను మాయం చేశారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**కూటమి ప్రభుత్వంపైనా, టీటీడీ ఛైర్మన్ పైనా వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. తిరుపతిలో అత్యంత విలువైన రూ.3 వేల కోట్ల టీటీడీ భూమిని ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి కట్టబెట్టి, శ్రీ వేంకటేశ్వర స్వామికి తీరని ద్రోహం చేశారని ఆయన విమర్శించారు. ఇది పరకామణి

వివరాలు 2లో..



# ఆ పథకానికి పేరు మార్చడం అంటే గాంధీని రెండోసారి చంపడమే



**పెన్ పవర్ డెస్క్:** పేరు మార్పుపై కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్షాల నిరసన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది జాతిపితను రెండోసారి హత్య చేయడమేనని ఆయన అభివర్ణించారు. యూపీఏ హయాంలో ప్రవేశపెట్టిన

వివరాలు 2లో..

- ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు
- ఇది గాంధీని మళ్లీ హత్య చేయడమేనని విమర్శ
- గాంధీ పేరును ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసే కుట్ర అంటూ ఫైర్
- లోక్‌సభలో కొత్త బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

# ఇథియోపియాలో 'వందేమాతరం'..

## పులకించిపోయిన ప్రధాని మోదీ..



వివరాలు 2లో..

- ఇథియోపియా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- మోదీ గౌరవార్థం విందు ఏర్పాటు చేసిన ఇథియోపియా ప్రధాని
- విందులో 'వందేమాతరం' ఆలపించిన స్థానిక గాయకులు
- సంతోషం వ్యక్తం చేస్తూ చప్పట్లతో అభినందించిన ప్రధాని
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

## ఎడిటర్ వ్యూ

### వల్లభనేని వంశీ రూపు రేఖలు మారకపోవడానికి అదే కారణమా?

గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి.

**అదే రకంగా...**

ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జుట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలిసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది.

**గన్నవరంలో వరస పర్యటనలతో...**

వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశమైంది. వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది. గన్నవరం టీడీపీలో నెలకొన్న అసంతృప్తులను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదు...

రాష్ట్రంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నిర్మించే వైద్య కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని, వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వస్తున్న విమర్శలలో ఎలాంటి వాస్తవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన ఐదవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీపీపీ విధానంపై పూర్తి స్థాయి స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.“పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నా, అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే కొనసాగుతాయి. వాటి నిర్వహణ, నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. ఈ కళాశాలల్లో 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవల కింద చికిత్స అందుతుంది. సీట్లు కూడా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సైతం అనేక ప్రాజెక్టులను పీపీపీ పద్ధతిలోనే చేపడుతోంది. రోడ్లను పీపీపీ ద్వారా నిర్మిస్తే అవి ప్రైవేటు వ్యక్తులవి అయిపోతాయా? కేవలం విమర్శల కోసం మాట్లాడితే భయపడేది లేదు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది“ అని ముఖ్యమంత్రి అన్నారు.గత ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలుగత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు విమర్శించారు. “రూ.500 కోట్లతో రుషికొండలో ప్యాలెస్ నిర్మించి ప్రజాధనాన్ని వృధా చేశారు. ఆ డబ్బుతో రెండు అత్యాధునిక మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయ్యేది. ఇప్పుడు ఆ ప్యాలెస్ నిర్వహణ ప్రభుత్వానికి పెను భారంగా మారింది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితులు ఉండేవి. 13 నుంచి 14 శాతం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అనవసరపు ఖర్చులతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు“ అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆ అప్పులను రీ-షెడ్యూల్ చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేసి, కొత్త రోడ్లు నిర్మిస్తున్నామని వివరించారు.‘సూపర్ సిక్స్’ సూపర్ సక్సెస్ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ‘సూపర్ సిక్స్’ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. “పేదలకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతోనే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను ప్రతినెలా ఒకటో తేదీనే అందిస్తున్నాం. ‘తల్లికి వందనం’ ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నా
అందరికీ లబ్ధి చేకూరుస్తున్నాం. ‘అన్నదాత సుఖీభవ’ కింద రైతులకు రెండు విడతల్లో రూ.14 వేలు అందించాం. దీపం-2.0, స్త్రీశక్తి పథకాలతో పాటు మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేశాం.

డ్వాక్రా, మెప్మా సంఘాలను అనుసంధానం చేసి మహిళలను బలోపేతం చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టి అందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నాం“ అని ఆయన వివరించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా (P4 - Public, Private, People Partnership for Poverty Eradication) పనిచేయాలని, ప్రజలకు ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ విధానంలో వైద్యారోగ్యం అందించాలని కలెక్టర్లకు సూచించారు.

# క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది

మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన క్రికెటర్ శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలవడంపై సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ మంత్రి నారా లోకేశ్ తెలుగు క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్ అందించారు. దీనిపై నారా భువనేశ్వరి స్పందించారు. క్రీడల్లో రాణిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె, “రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. శ్రీచరణికి ప్రభుత్వం అందిస్తున్న ఈ గుర్తింపు, మద్దతు హర్షణీయం. ఇలాంటి ప్రోత్సాహకాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి“ అని పేర్కొన్నారు.కష్టపడి రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలవడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గొప్ప విజయాలు సాధించాలని నారా భువనేశ్వరి ఆకాంక్షించారు.

# ఇథియోపియాలో ‘వందేమాతరం‘..

ప్రధాని నరేంద్ర మోదీ తన విదేశీ పర్యటనలో భాగంగా ఇథియోపియాలో పర్యటిస్తున్నారు. జోర్డాన్ పర్యటన ముగించుకుని ఇథియోపియా చేరుకున్న ఆయనకు అక్కడ అరుదైన, మర్చిపోలేని స్వాగతం లభించింది. 15 ఏళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటిస్తున్న భారత ప్రధానికి గౌరవ సూచకంగా ఇథియోపియా గాయకులు భారత జాతీయ గీతం ‘వందేమాతరం‘ ఆలపించారు. ఈ అద్భుత ప్రదర్శనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్.. ప్రధాని మోదీ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక గాయకులు ‘వందేమాతరం‘ గీతాన్ని ఎంతో శ్రావ్యంగా ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు.

తమ దేశానికి వచ్చిన భారత ప్రధానికి ఈ విధంగా స్వాగతం పలికారు. ఈ పరిణామంతో పులకించిపోయిన ప్రధాని మోదీ.. గాయకుల ప్రదర్శనను చప్పట్లతో అభినందించారు.భారతదేశానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో విదేశీ గడ్డపై ఈ గీతాన్ని ఆలపించడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ అరుదైన ఘట్టం ఇరు దేశాల మధ్య సాంస్కృతిక బంధానికి నిదర్శనంగా నిలిచింది.

# ఆ పథకానికి పేరు మార్చడం అంటే గాంధీని రెండోసారి చంపడమే

- మొదటి పేజి తరువాయి

ఈ పథకం పేరును మార్చేందుకు ఉద్దేశించిన ‘వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ లైవ్లీహుడ్ మిషన్ (రూరల్)‘ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది.ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడిన చిదంబరం... “ఇన్నాళ్లూ జవహర్‌లాల్ నెహ్రూను అప్రతిష్ఠపాలు చేసిన బీజేపీ ప్రభుత్వం, ఇప్పుడు మహాత్మా గాంధీని లక్ష్యంగా చేసుకుంది“ అని ఆరోపించారు. 2004 బడ్జెట్‌లో ఈ పథకాన్ని తానే ప్రకటించానని గుర్తుచేశారు. “భారతీయుల జ్ఞాపకాల నుంచి గాంధీని చెరిపేయాలని వారు ప్రయత్నిస్తున్నారు. పిల్లలకు గాంధీ గురించి తెలియకూడదు, ప్రజలు ఆయన పేరును స్మరించుకోకూడదు అన్నదే వారి ఉద్దేశం“ అని ఆయన విమర్శించారు.ఈ పథకం పేరు మార్పును కాంగ్రెస్ మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మొదట ఈ పథకానికి ‘పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకం‘ అని పేరు పెడతారని భావించినప్పటికీ, దానికి భిన్నంగా కొత్త పేరును ప్రతిపాదించడంపై

కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర విపక్షాలు కూడా మండిపడుతున్నాయి.ఇదే సమయంలో బిల్లులకు కేవలం హిందీ పేర్లు పెట్టడంపైనా చిదంబరం స్పందించారు. వలసవాద ఛాయలను తొలగించేందుకే హిందీని వాడుతున్నామన్న ప్రభుత్వ వాదనను ఆయన తోసిపుచ్చారు. “భారత రాజ్యాంగమే ఆంగ్లంలో ఉంది. హిందీ, ఇంగ్లిష్ రెండూ అధికారిక భాషలుగా ఉంటాయని రాజ్యాంగం హామీ ఇస్తోంది“ అని ఆయన గుర్తుచేశారు.

# 16 మంది మావోల అరెస్ట్... మావోయిస్టు పార్టీ కీలక లేఖ

- మొదటి పేజి తరువాయి

నిరాయుధంగా ఉన్న తమ వారిని అరెస్ట్ చేశారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన ‘కగార్‘ యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని ఈ లేఖ ద్వారా మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ‘మావోయిస్టు ముక్త్‘, ‘ప్రతిపక్ష ముక్త్‘ లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని విమర్శించింది. ‘ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ‘ వంటి నినాదాలతో దేశంలోని ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్రం తన ఆధీనంలో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ అని లేఖలో పేర్కొంది. బీజేపీ విధానాలు కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేస్తున్నాయని విమర్శించింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేలా చూసేందుకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

- మొదటి పేజి తరువాయి

రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన ‘అడవి తల్లి బాట‘ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు.పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే ‘రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‘ (=+ూాా)లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి
సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన ‘స్వచ్ఛ రథం‘ కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

# పులివెందులలో జగన్‌కు ఎదురుదెబ్బ..
## టీడీపీలో చేరిన అనుచరుడు

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమానికి ముందు వేంపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డితో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జరుగుతున్నప్పటికీ, జగన్ రాజకీయ కంచుకోట అయిన పులివెందులలోనే కీలక నేతలు పార్టీ వీడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామం స్థానికంగా వైసీపీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తోంది.

# ఒబెరాయ్ హోటల్‌కు రూ.3 వేల కోట్ల టీటీడీ భూమి.. భూమన సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

దొంగతనం కన్నా వంద రెట్లు పెద్దదని ఆరోపించారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వంద గదుల హోటల్ కోసం అలిపిరి రోడ్డులోని అత్యంత విలువైన భూమిని ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పర్యాటక శాఖ భూమికి బదులుగా టీటీడీ భూమిని బదిలీ చేయడమే కాకుండా, లీజును కూడా మాఫీ చేసి చంద్రబాబు ప్రైవేటు సంస్థకు దోచిపెట్టారని ఆరోపించారు. ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ, అది ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్)లో కనిపించకుండా ఎందుకు దాస్తున్నారని భూమన నిలదీశారు. దీని వెనుక వేల కోట్ల అవినీతి దాగి ఉందని, చంద్రబాబు, పవన్ కలిసి ఈ భూమిని ప్రైవేటు సంస్థకు అప్పగించారని విమర్శించారు.టీటీడీ భూములను ప్రైవేటుపరం చేయడాన్ని స్వాములు, పీఠాధిపతులు, మఠాధిపతులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన కోరారు. తిరుమల భక్తులను చంద్రబాబు ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందని భూమన కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికి మాయం చేశారని ఆరోపించారు. ఈ అక్రమంపై అటవీశాఖ మంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదని భూమన ప్రశ్నించారు.

# కబడ్డీ ప్లేయర్ హత్య కేసు: పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ప్రధాన నిందితుడు హతం

### మొహాలీలో కబడ్డీ ప్లేయర్ హత్య

### రెండు రోజులకే నిందితుడిని కాల్చి చంపిన పోలీసులు

### ఈ ఘటనలో ఇద్దరు పోలీసులకు గాయాలు



పంజాబ్‌లోని మొహాలీలో కబడ్డీ ఆటగాడి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులోని ప్రధాన నిందితుడు హర్పీందర్ అలియాస్ మిద్దు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఎదురుకాల్పుల సమయంలో తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు మొహాలీ పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసు అధికారులు కూడా గాయపడ్డారు.రెండు రోజుల క్రితం సోమవారం సాయంత్రం, మొహాలీలోని సోహానా ప్రాంతంలో జరుగుతున్న కబడ్డీ టోర్నమెంట్‌లో 30 ఏళ్ల కన్వర్ దిగ్విజయ్ సింగ్ అలియాస్ రాణా బాలాచౌరియాను దుండగులు కాల్చి చంపారు. బైక్‌పై వచ్చిన ఓ వ్యక్తి అతనిపై విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో, రాణా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, హర్పీందర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అతడికి గతంలోనూ అనేక నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ హత్యలో పాల్గొన్న మరో ఇద్దరు షూటర్లను కూడా గుర్తించారు. అమృత్‌సర్‌కు చెందిన ఆదిత్య కపూర్ అలియాస్ మఖన్, కరణ్ పాఠక్ అలియాస్ డిఫాల్టర్ కరణ్‌గా వారిని గుర్తించి, గాలింపు చర్యలు చేపట్టారు.కబడ్డీ టోర్నమెంట్లపై తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ఓ ముఠా ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. హత్యకు గురైన రాణా... జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ జగ్గూ భగవాన్‌పురియాకు సన్నిహితుడు కావడమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు.

# పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ను కలిసిన బీజేపీ నాయకులు

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 17,పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డిని భారతీయ జనతా పార్టీనాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు దుశ్శాలువ కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమ దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలని నాయకులు ఆయనను కోరారు.ఇందులో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ శరవణ కుమార్,పట్టణ అధ్యక్షులు వంశీ, కార్యదర్శి జగన్, విహెచ్పి నాయకులు సత్యప్రకాష్,బీజేపీ మైనార్టీ నాయకులు ముబారక్,కార్యదర్శి జగన్,శ్రీరాములయ్య, అథావుల్లా తదితరులున్నారు.



పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

రాయలసీమ

వై.ఎస్. ఆర్. కడప । కర్నూలు । అనంతపురం

అన్నమయ్య జిల్లా । నంద్యాల । సత్యసాయి జిల్లా

# చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

- విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తోపుడు బండ్లు అందచేసి నిరు పేదలకు స్వయం ఉపాధి కల్పన.

- చిన్న పెట్టుబడితో జీవనోపాధి పొందే చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు గొప్ప అవకాశం.

- ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు కృతజ్ఞతలు తెలిపిన తోపుడు బండ్ల లబ్ది దారులు. - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 17.

పండ్లు, కూరగాయలు లాంటి చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం సాగించే నిరు పేదలు తోపుడు బండ్లతో స్వయం ఉపాధి పొందవచ్చన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె 5 మంది చిరు వ్యాపారస్థులకు ఆమె తోపుడు బండ్ల పంపిణి చేశారు. కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు, బుచ్చి, కోవూరు మండలాలలో ఒక్కొక్కరికి ఇందుకూరు పేట మండలం ముదివర్తిలో ఇద్దరు లబ్ది దారులకు కలిపి మొత్తం 5 మందికి ఆమె తోపుడు బండ్లు అందచేశారు. నిరు పేదలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడేలా స్వయం ఉపాధి:కల్పించడం కోసమే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



సహకారంతో తోపుడు బండ్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు. ఎవరి దగ్గరో పని చేసే అవసరం లేకుండా చిన్న పెట్టుబడితో ఆత్మాభిమానంతో బతికేందుకు ఇదొక గొప్ప అవకాశమన్నారు.విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న ఈ చిరు సహాయం తోపుడు బండ్లు అందుకున్న నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. అనంతరం తోపుడు బండ్లు అందుకున్న చిరు వ్యాపారులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, రాష్ట ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ రావేల రవీంద్ర నాయుడు కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు బుచ్చి కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ టిడిపి సీనియర్ నాయకులు జెటి మదన్ సుధన్ రెడ్డి కరకట్ట మల్లికార్జున భక్తుల రమేష్ బండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవగాహన సదస్సు



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్, 17 :స్పిక్ మరియు గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యం లో బుధవారం శ్రీకాళహస్తిలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీకాళహస్తిలో శివం కళ్యాణ మండపంలో స్పిక్ మరియు గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ,రైతులతో రీజనల్ మేనేజర్ సి.గంగాధర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించడానికి రైతులకు వివిధ పంటలకు అనుసరించాల్సిన పరిస్థితులపై అవగాహన కల్పించడం కోసం రైతులకు ఏం సమస్యలు ఉన్నాయో ఆ సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వరి పంటలలో చేపట్టవలసిన పోషకాలు యాజమాన్యం పరిస్థితులు సస్యరక్షణ చర్యలు పంటలకు చిరు పురుగులు తెగుళ్ల వాటి నివారణ చర్యలు గురించి రైతులకు వివరాలను ఈ సదస్సులో కల్పించారు.ఈ కార్యక్రమంలో 350 రైతులు పాల్గొన్నారు. మరియు స్టేట్ మార్కెట్ డెవలప్మెంట్ మేనేజర్ నారాయణ రెడ్డి ,సీనియర్ శాస్త్రవేత్తలు, కె, దేవకి, డాక్టర్, పి మహేశ్వర్ రెడ్డి ,డాక్టర్. కె. విశ్వనాథ్ ఏం.ఉమ మహేశ్వర్ రెడ్డి ,మరియు సాయి కృష్ణ వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధి

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :శ్రీకాళహస్తి పట్టణమునందు బాధితుల ఇండ్ల వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించిన బొజ్జల బృందమ్మ ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ పట్టణంలో కొంతమందికి ఆరోగ్యం క్షీణించిందని వారికి సహాయం చేయవలసినదిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరడం జరిగినది, ముఖ్యమంత్రి వారి విన్నపాన్ని గుర్తించి ముఖ్యమంత్రి సహాయ నిధిని విడుదల చేయడం, ఆ సహాయ నిధిని వారి ఇండ్ల వద్దకే వెళ్లి అందించి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు .రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి పేదవారికి ఈ రూపంలో సహాయం చేయడం, చాలా సంతోషకరమని పట్టణంలోని పి హరికృష్ణ ఆచారి కి 35,000/- రూపాయలు కే లక్ష్మీ 1,34,348/ రూపాయలు భక్త కంతేశ్వర నాయుడు 45,350/- రూపాయలు టీ ధరణి కరూపా 1,05118/- రూపాయలు మునియ్య 42,450/- రూపాయలు అన్వర్ భాషా 45,851/- రూపాయలుఎం ప్రవళిక గారికి 70,015/- ఎం ఇంద్రాణి 25,166/- నాగమ్మ 51,612/ రూపాయలు మొత్తం కలిసి 5,54,900/- రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.అలాగే మా ప్రభుత్వం వచ్చిన తర్వాతఈ 15 నెలల కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు 250 మంది బాధితులకు 2, 68,14,933/- రూపాయలు అందించామని అలాగే మహిళలకు ఎన్నో మంచి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ , కాసర రమేష్, పేట బాలాజీ గుర్రపు శెట్టి మునికృష్ణ అద్దంకి హేమంత్ కుమార్ షాకీర్ ఆలీ అస్మత్, ఖాదర్ బాషా రామచంద్రయ్య , కుమార్ నింద్ర సుధాకర్ ప్రకాష్ శాంతమ్మ గోవిందు సుబ్రహ్మణ్యం కిరణ్ వెంకటేశ్వర్లు పద్మజ మునిరాజా యాదవ్ కరీం, సి ఎస్ మస్తాన్ మధు సతీష్ మునీంద్ర వివేక్ రాకేష్ నవీన్ శ్రీను జహీర్ అహ్మద్ , దారా పాండు,సాజిద్ ,షఫీ బషీర్ నూర్ అహ్మద్ నెమల్లూరి సుబ్రహ్మణ్యం చాంద్ భాషా డివి





నారాయణ సుమతమ్మ కుమారి అనితమ్మ ఐ టి డి పి ఖాదర్ బాలాజీ రెడ్డి ప్రవీణ్ గుత్తా విజయ నాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి

### -రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ. రామానాయుడు పిలుపు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ ,17 :ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా ప్రధమ మహాసభ ఈనెల 29వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలో ఘనంగా జరుగుతుందని ఈ మహాసభలో జిల్లాలో ఉన్నటువంటి రైతుల పాల్గొని జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు పిలుపిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం కనీస సహాయ సహకారాలు కూడా అందించకపోవడం శోచనీయమన్నారు. రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు నష్టాలలో కూరుకు పోతున్నారన్నారు అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకునేటటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రంలో గత 20 సంవత్సరాల కాలంలో సుమారు మూడు లక్షల మందికి పైగా రైతుల ఆత్మహత్య చేసుకుని, బలవన్ మరణాలు పొందారన్నారు. ఈ చావులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు నకిలీ విత్తనాలతో రైతాంగం నష్టపోతుందని వెంటనే ప్రభుత్వం నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతన్న ఆదుకోవాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో రైతు సంఘం తిరుపతి జిల్లా కోకన్వీనర్ సుధాకర్ రెడ్డి, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్, మునస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### బి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ ,17 :శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మహిళా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంకి జిల్లా కార్యదర్శి నదియా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు.ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినప్పటికీ వాటి అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పల్లెలో, గల్లీలో బెల్ట్ షాపులు యదేచ్ఛగా కొనసాగిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను చిన్న భిన్నం చేస్తున్నారన్నారు. మద్యం ఏరులై పారుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లుండి కబోదుల్లాగా, వ్యవహరిస్తున్నారన్నారు.రాబోయే కాలంలో బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సమావేశం అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంజులమ్మ ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు చారులత స్థానిక మహిళా నాయకులు గీత, గంగాభవాని, సుబ్బమ్మ, రోజా, లక్ష్మి, సుజాత, గంగమ్మ, మునమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలసిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జగదీష్ మరియు పట్టణ సిఐ.మోహన్ రెడ్డి

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు17,శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కట్టా జగదీష్ మరియు పలమనేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి లు బుధవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. పలమనేరు సీనియర్ అండ్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులకు సంబంధించి ఏజిపిగా నియమితులు కావడానికి సహకరించిన ఎమ్మెల్యేను సన్మానించిన జగదీష్ ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా విధుల్లో చేరిన పట్టణ సీఐ సైతం మొదటి సారి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో ఎమ్మెల్యేతో బాటు టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యంగౌడ్, ఖాజా,నాగరాజు,బిఆర్సీ కుమార్,మదన్,చాంద్ బాషా,నదీం తదితరులున్నారు.



# ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయకులు, అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను, పరిష్కరించాలి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 17. శేషాద్రి నగర్ లో నిర్వహించినటువంటి "ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి .. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి వార్డుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారని, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి, రోడ్లు, డ్రైనేజీ, గుడి, పింఛన్ల మంజూరు, అర్జీలను, స్వీకరించడం జరిగిందని,ఆ అర్జీలకు సంబంధించిన విషయాలను ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి , ఆ సమస్యలన్నీ కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, చైర్పర్సన్ తెలియజేశారు... బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని బాంబే హైవే రోడ్డుకి డ్రైనేజీ, రోడ్లు, అభివృద్ధికి 8 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించినందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ప్రతి వార్డులో కూడా ఈ కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి ప్రతి వార్డులోని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ తెలియజేశారు.... ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయకులు, అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను, పరిష్కరించాలని చైర్పర్సన్ తెలియజేశారు...ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు , వైస్ చైర్మన్ పఠాన్ నస్రిన్, ఎరుటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, రామానాయుడు, సుధాకర్ రెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన, నాయకుల పాల్గొన్నారు



# ఉపాధ్యాయుల డివిజన్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఘన విజయం

## - విద్యాశాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవం సఫలం

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , డిసెంబర్ 17 :ఎస్వీ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల మైదానంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన, ప్రభుత్వ ఉపాధ్యాయుల డివిజన్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో కె.వి.బి పురం మండల ప్రభుత్వ ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలవగా, శ్రీకాళహస్తి మండలం రన్నర్స్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన కె.వి.బి పురం జట్టు ఈ నెల 28వ తేదీన జరిగే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొననుంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, త్రోబాల్ పోటీలను ఉపాధ్యాయులు ఉత్సాహంగా సద్వినియోగం చేసుకున్నారు. ఈ క్రీడా కార్యక్రమాలకు ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ సమర్థ నాయకత్వంలో టోర్నమెంట్ స్నేహపూరిత



వాతావరణంలో క్రమబద్ధంగా సాగింది.కార్యక్రమంలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని గెలుపొందిన,జట్లను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు గోపి, ఆనందబాబు, మురళి, సురేష్, రమేష్ రెడ్డి, వెంకట ముని, కిరణ్, హేమ కుమార్, పీవీ రమణతో పాటు కన్నా క్రికెట్ అకాడమీ ఫౌండర్ కన్నా పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా



మలిచారు.ఉపాధ్యాయులు క్రీడల ద్వారా స్నేహబంధాలు మరింత బలపడేలా పాల్గొనగా, ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా సంబరం ఆదర్శవంతంగా నిలిచిందని, పలువురు ప్రశంసించారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ నాయకత్వం వల్లే టోర్నమెంట్ ఇంత విజయవంతంగా జరిగిందని, ఉపాధ్యాయులు కొనియాడారు.




# గూడూరు కెనరా బ్యాంక్ శాఖలో ఘనంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు



గూడూరు, డిసెంబర్,17:
గూడూరు పట్టణంలోని కెనరా బ్యాంక్ శాఖ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి రీజనల్ మేనేజర్ రామ్మోహన్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు అధికారులు, ఉద్యోగులు, ఖాతాదారులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వేడుకలను ప్రత్యేక అతిథులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సేవలపై ప్రసంగించిన అధికారులు, గత ఐదు దశాబ్దాలుగా కెనరా బ్యాంక్ గూడూరు ప్రజలకు అందిస్తున్న నమ్మకమైన సేవలను వివరించారు. వ్యవసాయం, చిన్న వ్యాపారాలు, విద్యా రుణాలు, స్వయం ఉపాధి రంగాల్లో బ్యాంక్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.
ఖాతాదారులకు నిత్యం అందుబాటులో ఉంటూ అంకితభావంతో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికి తన అభినందనలు తెలియజేశారు.అలాగే పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ఖాతాదారులకు ఎప్పటికప్పుడు నూతన బ్యాంకింగ్ విధానాలను వివరించి, సేవలలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న శాఖ మేనేజర్ కే. గోపిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
గూడూరు కెనరా బ్యాంక్ శాఖ భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన, ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కృషి చేస్తుందని అధికారులు తెలిపారు.

# కంభం నూతన ఎస్ఐగా శివకృష్ణ రెడ్డి

కంభం, డిసెంబర్ 17 పెన్ పవర్,డిసెంబర్,17: కంభం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా శివకృష్ణ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు ఐటి కోర్ నుంచి కంభం ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఇప్పటివరకు కంభంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బి నరసింహారావు ఒంగోలు విఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కంభం నూతన ఎస్ఐ శివకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ న్యాయసేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే ప్రజలు కూడా పోలీస్ లకు సహకరించాలని ఆయన కోరారు.

# కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కందుకూరు, పెన్ పవర్,డిసెంబర్,17:
కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్స్ సూపరింటెండెంట్ ఇంద్రాణి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఇటీవల కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన డెంటల్ డాక్టర్ డా. మహేష్ రెడ్డికి, అలాగే హాస్పిటల్ ఏవో సౌభాగ్యం కి సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్స్ సూపరింటెండెంట్ ఇంద్రాణి మాట్లాడుతూ డా. మహేష్ రెడ్డి కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసిన కాలంలో రోగులకు అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించారని ప్రశంసించారు. అలాగే హాస్పిటల్ ఏవో సౌభాగ్యం పరిపాలనా వ్యవహారాల్లో చూపిన కృషి, సమర్థత అభినందనీయమని తెలిపారు.క్రిస్మస్ సందేశాన్ని తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సేవా భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం అతిథులకు శాలువాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు వెంకట్ రెడ్డి, కళ్యాణ్, ధర్మతేజ ప్రసాద్, శ్రీకాంత్, రమాప్రియ, చందనా, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు






# పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు, పెన్ పవర్,డిసెంబర్,17:
ఇన్సాఫ్ సమితి మరియు గూడూరు పట్టణ మైనారిటీల ఆధ్వర్యంలో ఎన్జీవో హోమ్స్‌లో నిర్వహించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన "అల్లూరికి అండగా నిలిచినా ఫజులుల్లా ఖాన్ %-% షేక్ మదీన" అనే చరిత్ర గ్రంథాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో వివిధ వర్గాల ప్రజల ఐక్యత, త్యాగాలను గుర్తు చేసే ఇలాంటి చారిత్రక గ్రంథాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. అల్లూరి సీతారామరాజుకు మద్దతుగా నిలిచిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీన వంటి మహనీయుల సేవలను ప్రజలకు పరిచయం చేయడంలో ఈ పుస్తకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, మేధావులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌ. . భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి ఘన స్వాగతం పలికిన గౌ,,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్.






తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 17: బుధవారం ఉదయం 10.30 గం. లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గౌ. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి ,,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవిత, ఎమ్.హరి జవహర్ లాల్ ఎక్స్ officio% సెక్రెటరీ రెవెన్యూ (ఎండోమెంట్ ), షేమూసి డి ఐ జి అనంతపురం రేంజ్, తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భానుప్రకాష్ రెడ్డి తదితరులు గౌ. భారత రాష్ట్రపతి కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.అనంతరం గౌ,భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు ఉదయం 10.40 గం లకు తమిళనాడు,వేలూరు లోని స్వర్ణ దేవాలయం బయలు దేరి వెళ్లారు.





# ఘనంగా వై.ఎస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు -తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ ,17 :శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిళా రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్వ వైభవం సంతరించుకుందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజల్లో మమేకమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని, ధైర్యాన్ని నింపుతూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడుపుతున్నటువంటి గొప్ప నాయకురాలు వైఎస్ షర్మిల రెడ్డి ని అదేవిధంగా మాట ఇస్తే తప్పని కుటుంబం వైయస్ కుటుంబమని, పోరాటాలకు స్ఫూర్తి వైయస్ షర్మిల రెడ్డి ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మునికృష్ణయ్య, మహేష్,అరవింద్, నాగరాజు, అరుణ్, చరణ్, మునిరాజ, ప్రవీణ్, గురుసాయి, తరుణ్ ,అతిథి, సంజయ్, రామ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

# చూపరులను ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 17,పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) చూపరులను ఆకట్టు కున్నది.ఈ కార్యక్రమానికి మండలం లోని మొత్తం 10ఉన్నత పాఠశాలల నుంచి దాదాపుగా 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అందులో నుంచి ఏడు అంశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించడం జరిగింది. ఇందులో ఏడు గ్రూప్ ఎగ్జిబిట్స్,రెండు వ్యక్తిగత విద్యార్థి ఎగ్జిబిట్స్,రెండు ఉపాధ్యాయ ఎగ్జిబిట్స్ లకు సర్టిఫికెట్ మరియు బహుమతులు ఇచ్చారు.గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 19వ తేదీన నిర్వహించే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చిత్తూరు నందు పలమనేరు మండలం తరపున పాల్గొనవలసి ఉంటుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి,బాలసుందరం అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్,ఉర్దూపాఠశాల ప్రధానోపాధ్యాయులు షాబ్జు,పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,సి.ఆర్.ఎమ్.టిలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బీజేపీతోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి సాధ్యం




పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 17,
భారతదేశంలో కొన్ని దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీ తప్ప మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు ముస్లిం, మైనారిటీ లను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని,ప్రస్తుతం బీజేపీ మాత్రమే వారి అభివృద్ధికి ఎన్నో పథకాలను అమలు చేస్తోందని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శరవణ కుమార్ స్పష్టం చేశారు.నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలం,గండ్రాజు పంచాయతీ,మార్లపల్లెకు చెందిన అథాఉల్లా బుధవారం పట్టణంలోని మైనార్టీ నాయకులు ముబారక్ ఆధ్వర్యంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీవిధివిధానాలకు ఆకర్షితులై,రాబోయే భవిష్యత్తు బీజేపీదే నని విశ్వసించి పార్టీలోకి రావడం జరిగిందని,పార్టీ నాయకుల ఆదేశాల మేరకు నడుచు కుంటానని అథాఉల్లా అన్నారు.ఇందులో
పట్టణ అధ్యక్షులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# హాజరత్ జూమ్లే షా పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ దర్గా నిర్వాహకుల సయ్యద్ బాబా ఫరీద్ వారి ఆధ్వర్యంలో హాజరత్ జూమ్లే షాపీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి,తల్లి తల్లి అయినా బొజ్జల బృందమ్మ చేతులు మీదుగా గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 25 నుండి 28 వరకు శ్రీకాళహస్తి పానగల్ దర్గా వీధిలో గందోత్సవం జరుగునున్నది, ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జై చంద్ర నాయుడు దర్గా ఉరుసు కమిటీ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు గుమ్మల్ల రాజేశ్వరరావు గరికపాటి రమేష్ బాబు, ఎంఎస్ జమురుద్ బాద్షా బుజ్జి మునీర్ భాష మొహమ్మద్ అన్సర్ రహీం ఖాన్ కే ఉదయ్ భాస్కర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# ఎస్వీ యూనివర్సిటీ జాతీయ సదస్సుకు ప్రకాశం

# ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధన పత్రానికి ఆమోదం

కందుకూరు, ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
కృత్రిమ మేధస్సు రంగంలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు %-% గణితశాస్త్రం మరియు ఇంజనీరింగ్ అనువర్తనాలు కు ఈ కళాశాల విద్యార్థులు సమర్పించిన పరిశోధన పత్రం ఆమోదం పొందింది.ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కృత్రిమ మేధస్సు విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థినులు దీక్షిత గోంట్లా మరియు ఆకాంక్ష లక్ష్మి కలిసి రూపొందించిన
మార్కోవ్ నిర్ణయ ప్రక్రియలో రీన్ఫోర్స్‌మెంట్ లెర్నింగ్ కోసం యాక్టర్%-%క్రిటిక్ అల్గోరిథమ్‌పై సమగ్ర అధ్యయనం అనే పరిశోధన పత్రం నిపుణుల సమీక్ష అనంతరం జాతీయ సదస్సుకు ఎంపికైంది.ఈ పరిశోధనకు కళాశాల పరిశోధన మరియు అభివృద్ధి



విభాగ డీన్ డాక్టర్ ఎం. లక్ష్మణరావు మార్గనిర్దేశం అందించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ
ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా పరిశోధన, ఆవిష్కరణల వైపు దారితీసే వాతావరణం ఉంది. పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలకు సంస్థ పూర్తి మద్దతు అందిస్తోంది. జాతీయ స్థాయి సదస్సులో విద్యార్థుల పరిశోధన పత్రం ఆమోదం పొందడం మా కళాశాల పరిశోధనా సంస్కృతికి నిదర్శనం అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు సరైన మార్గనిర్దేశం, వేదిక కల్పించడం మా లక్ష్యం. ఈ విజయం అధ్యాపక వర్గం మరియు విద్యార్థుల సమిష్టి కృషికి నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధన విజయాలు సాధిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక వర్గం మరియు విద్యార్థులు పరిశోధనకు మార్గనిర్దేశం చేసిన డాక్టర్ ఎం. లక్ష్మణరావుకి అలాగే పరిశోధన పత్రం ఆమోదం పొందిన దీక్షిత గోంట్లా, ఆకాంక్ష లక్ష్మిలను హృదయపూర్వకంగా అభినందించారు

## ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ మువ్వా కొండయ్యను కలిసిన నూతన వధూవరులు -ఆంధ్ర అబ్బాయి అమెరికా అమ్మాయి

కందుకూరు, ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
ఆంధ్ర అబ్బాయి ,అమెరికా అమ్మాయి వివాహం చేసుకొని ఒకటి అయ్యారు వారి బంధువులను చూడడానికి కందుకూరు వచ్చారు .కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలం
అత్తింటి వారిపాలెం గ్రామానికి చెందిన కంచర్ల వెంకటకృష్ణారావు మువ్వా శాంతి రోహిణి పెద్ద కుమారుడు కంచర్ల కౌశిక్ అమెరికాకు చెందిన బాట్కిన్స్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు .అమెరికాలో నివాసం ఉండే వెంకట కృష్ణారావు శాంతి రోహిణిల పెద్ద కుమారుడు కౌశిక్ అమెరికాలో ఎయిర్ ఫోర్స్ కెప్టెన్ . బ్యాట్కిన్స్ కూడా ఎయిర్ కోర్సులో కెప్టెన్. వీరిద్దరూ ఉద్యోగం చేసే చోట ప్రేమించుకున్నారు. పెద్దలకు వారి ప్రేమ విషయం చెప్పి ఒప్పించి వివాహం చేసుకున్నారు. కృష్ణారావు శాంతి రోహిణలు అమెరికా సిటిజనులుగా కొనసాగుతున్నారు. అమెరికా అమ్మాయిని వివాహం చేసుకున్న కంచర్ల కౌశిక్ కందుకూరులో ఉన్న వారి తాత అయిన ప్రముఖ హోమియో వైద్యులు సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ మువ్వా కొండయ్య దగ్గర బాల్యంలో ఉన్నాడు .ఆ తర్వాత తల్లిదండ్రులు నివాసం ఉంటున్న అమెరికాలోని చికాగో వెళ్లి అక్కడే ఉంటున్నాడు .అమెరికా దేశంలో ఎయిర్ ఫోర్స్లో ఉద్యోగం చేస్తూ కౌశిక్ అమెరికా అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు .వారి బంధువులను కుటుంబ సభ్యులను చూడడానికి కౌశిక్ దంపతులు రెండు రోజుల క్రితం కందుకూరు వచ్చారు. కందుకూరు కు చెందిన ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ మువ్వా రవీంద్ర కుమార్ కి స్వయాన మేనల్లుడు .కందుకూరు లోనిడాక్టర్ మువ్వా కొండయ్య ఇంటికి వచ్చిన అమెరికా అమ్మాయి ఆంధ్ర అబ్బాయిని పలకరించిన విలేకరులకు మహానందంతో వారి వివరాలను పంచుకోవడం విశేషం కౌశిక్ సతీమణి కూడా కందుకూరు విషయాలను ఆసక్తిగా తన భాషలో భర్తచెపుతుంటే వింటూ సమాధానం చెప్పటం కనిపించింది తని తండ్రి స్వగ్రామమైన అత్తింటి వారి పాలెం కికూడా వెళ్లి అక్కడివారిని పలకరించి రావడం జరిగింది.



# మహనీయుల చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలి

### ప్రతిరోజు పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే మంచిది-ఉపాధ్యాయులు కూడా అందుకు ప్రోత్సహించాలి

### పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





కంచుకూరు, ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు సహకరించిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా జీవిత విశేషాలను ప్రముఖ చరిత్రకారుడు షేక్ నశీర్ అహ్మద్ పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ముస్లిం డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కందుకూరులోని టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది వీరులు తమ ప్రాణాలు అర్పించారని, అలాంటి వ్యక్తులలో అల్లూరి సీతారామరాజు ముఖ్యుడని అన్నారు. బ్రిటిష్ వారికి సవాల్ విసురుతూ, వారికి వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి పోరాటాలు చేశారన్నారు. సీతారామరాజుకు ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనాలు అండదండలు అందించిన విధానాన్ని పుస్తక రచయిత చక్కగా వివరించారని ప్రశంసించారు. చరిత్రలో మరుగునపడిన అంశాలన్నీ ఇలాంటి రచయితల వల్లే ప్రజలు తెలుసుకోగలుగుతున్నారని అన్నారు. విద్యార్థులందరూ ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ప్రతిరోజు పుస్తకాలను చదవటానికి కొంత సమయం కేటాయించాలని, గురువులు కూడా అందుకు చొరవ తీసుకోవాలని కోరారు. పుస్తకాలు చదవడం వల్ల పరిజ్ఞానం పెరగటంతో పాటు భాష పై పట్టు పెరుగుతుందన్నారు. జీవితాలు సక్రమ మార్గంలో నడవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, ముఖ్య వ్యాఖ్యాత కట్టా సుబ్బారావు మరియు అధ్యాపక అధ్యాపకేతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు సెల్ ఫోన్లు అందజేత.



కడియం ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :అంగన్వాడి సూపర్ వైజర్లు , టీచర్ల కు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు (5జి మొబైల్స్) ను రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి బుధవారం అందజేశారు. మండలంలోని కడియపులంక కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన గోరంట్ల సెల్ ఫోన్లు అందజేసి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల పనితీరు , చిన్నారుల స్థితిగతులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియపర్చేందుకు మొబైల్స్ ఉపయోగపడతాయనిపేర్కొన్నారు. కడియం మండలానికి 82 సెల్ ఫోన్లు మంజూరయ్యాయని, సక్రమంగా వినియోగిస్తూ, మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వానికి పేరు తేవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్లు , టీచర్లు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గురువర్యులు కరువది రాధాకృష్ణమూర్తి మాష్టర్‌కి అశ్రునయనాలతో నివాళులు

కావలి, ,పెన్ పవర్, డిసెంబర్ ,17 : ;మంచి మనసు,మానవీయత,మృదువైన మాటలు, ఉన్నత సంస్కారం కలవారు.రాధాకృష్ణ మూర్తి మాష్టర్ ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు.వారి దగ్గర చదుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలలో వున్నారు. వారు ఆదర్శనీయులు. రాధాకృష్ణమూర్తి మాష్టర్ మరణం విశ్వోదయ, జవహర్ భారతి, విద్యార్థి లోకానికి తీరని లోటు. వారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ, అశ్రునయనాలతో నివాళులు అర్పించిన పూర్వ విద్యార్థులు.

# బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా హౌస్ మెరిట్ అవార్డ్ ప్రోగ్రామ్

కందుకూరు, ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు ఉన్న బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాలలో హౌస్ మెరిట్ అవార్డ్ ప్రోగ్రామ్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను నాలుగు హౌస్‌లుగా (%=వస, దీశ్రీబవ, +తీవవఅ,ఁవశ్రీశ్రీశీష%) విభజించి పోటీలను నిర్వహించారు. విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు నైపుణ్యాన్ని పెంపొందించడానికి 'కరిక్యులం సిస్టమ్' అమలులో భాగంగా ప్రతి నెల ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.
కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ ?ఉన్నం భాస్కర్ రావు మాట్లాడుతూ..విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరగడం వల్ల ఇంగ్లీష్ భాషపై పట్టు వస్తుందని,తద్వారా సాఫ్ట్‌వేర్ రంగంలో అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మల్టీనేషనల్ కంపెనీలు ఇంగ్లీష్‌ను ప్రధాన భాషగా గుర్తిస్తున్నాయని పేర్కొన్నారు.డైరెక్టర్ ?జి.బాలభాస్కర రావు మాట్లాడుతూ
గ్లోబలైజేషన్ యుగంలో ఇంగ్లీష్ కేవలం ఒక సబ్జెక్టు మాత్రమే కాదని,అది ప్రపంచాన్ని కలిపే ఒక శక్తివంతమైన వారధి అని అభివర్ణించారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక రంగాలలో జ్ఞానాన్ని పొందడానికి ఇంగ్లీష్ తప్పనిసరి అని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభం

### ఎంపిడిఓ వెంకటేశ్వరరావు జనవరి 12 వరకు సర్వే నిర్వహణ

గుడ్లూరు, ,పెన్ పవర్, డిసెంబర్ ,17 ::ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించింది.ఈ సర్వే డిసెంబర్ 18 నుంచి జనవరి 12 వరకు ఇంటింటికీ సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సర్వే ప్రధానంగా వ్యక్తిగతంగా, సామాజికంగా, కుటుంబ పరంగా, విద్య ఉద్యోగ ఆదాయం పరంగా సమగ్ర సర్వే నిర్వహించబడుతు అన్ని కీలక వివరాలు యూ ఎఫ్ ఎస్ యాప్‌లో ఈ కెవైసి తో నమోదు చేస్తారు. ఈ డేటాతో నిజమైన లబ్ధిదారులకు పెన్షన్, రేషన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ఖచ్చితంగా చేరుతాయి. ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ కూడా సులభం అవుతుంది. సర్వే మిస్ అయితే అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ఈ సర్వేకి వచ్చిన వారికి ఊూ, ఇంటర్నెట్ ఆన్ చేసి, పాన్, ఓటర్ ఐ డి లు తప్పనిసరిగా ఇవ్వాలి. గ్రామ ప్రజలందరూ గ్రామంలో లేని గ్రామస్తులు అందర్నీ పిలిపించి వారందరూ ఇంటి వద్దనే ఉండి సంబంధిత డాక్యుమెంట్లతో ప్రతి ఒక్కరు ఈ సర్వే కు వచ్చిన సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరడమైనది.

# వెలుగు ఈవోఏల ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి..

### సీఐటీయూ కార్యదర్శి రాయళ్ళ డిమాండ్..

వెలిగండ్ల, ,పెన్ పవర్, డిసెంబర్ ,17 : బుధవారం వెలుగు కార్యాలయము ఆవరణలో జరిగిన సమావేశంలో పాల్గొని రాయళ్ల మాలకొండయ్య మాట్లాడుతూ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్న వెలుగు (ఈవో ఏల) జీవన ప్రమాణాలు మెరుగు పడలేదని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, స్కీం వర్కర్లను కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు,అలాగే విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని , విద్యుత్తుసవరణ చట్టాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే ఆ డిమాండ్ ఇంతవరకువరకు నెరవేర్చలేదని, ఐదు నెలల నుంచి పెండింగ్ వేతనాలు ఆగిపోయాయని , కుటుంబ పోషణకి అప్పులు కూడా పుట్టక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చుతూ కార్మిక ,ఉద్యోగ వర్గాలను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వారి నిజవేతనం మెరుగు పడలేదని , కనీస వేతనం 26 వేలకు పెంచాలని ,హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 5జి మొబైల్ అండ్ సిమ్ కార్డులు ఇచ్చి రీఛార్జ్ చేయించాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తింపజేయాలని, కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, ఆన్లైన్ పని భారాన్ని తగ్గించాలని, అర్హులైన వారికి సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, రెండు సంవత్సరాల స్త్రీ నిధి ఇన్సెంటివ్ ఇవ్వాలని వారన్నారు. అనంతరం అఖిలభారత సిఐటియు 18 వ మహాసభలు ఈనెల 31 నుంచి జనవరి 4 దాకా ఐదు రోజులపాటు జరుగుతున్న సందర్భంగా నాలుగవ తారీకు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ చలో విశాఖ గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చేశారుఅధ్యక్ష,కార్యదర్శి ఏ అలేఖ్య రమణ, కాకర్ల నాగేశ్వరి, రాయల మాధవి, కోలా సునీత, మాచర్ల వెంకట నాగలక్ష్మి, ఎం పద్మ, లక్ష్మీదేవి, బి శాంతి, రిజ్వాన, శిరీష ,అనూష ,వరలక్ష్మి ,యెప్సిబా, హేమీమా, హషా న్ బీ,మహాలక్ష్మి, ప్రీతి ,సుమలత ,భాగ్యలక్ష్మి ,జయమ్మ ,ఝాన్సీ రాణి ,శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.



# బొందిమడుగుల గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు....

కొండ ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
తుగ్గలి:గ్రామీణ ప్రాంతాల లో అభివృద్ధి పనులు చేయడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని మారెళ్ళ? బొందిమడుగుల గ్రామాల మధ్యన నూతనంగా రూ 49.50 లక్షల తో నిర్మించిన బ్రిడ్జి ను, బొందిమడుగుల గ్రామంలో రూ 9.00 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చౌడప్ప, సింగల్ విండో డైరెక్టర్ మోహన్, సర్పంచు సలహాదారుడు ప్రతాప్ యాదవ్, టిడిపి నాయకులు వెంకటరాముడు, జిన్నా మాబు, ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఎం రమేష్, వడ్డే రంగస్వామి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కు మేళతాళాలు, డ్రమ్స్ వాయిద్యాల మధ్య బాణా సంచులు కాల్చుతూ ఘన స్వాగతం పలికి, శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. మారెళ్ళ ,బొందిమడుగుల గ్రామాల మధ్య ఉండే బ్రిడ్జి కూలిపోవడంతో ఈ గ్రామాల మధ్య ప్రజలు రాకపోకులకు తీవ్ర ఇబ్బందులకు





గురయ్యారు అన్నారు.5 సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణ పనులు ను గత వైసిపి ప్రభుత్వం చేపట్టలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి గ్రామం లో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం, పాఠశాలలకు ఎంతమంది విద్యార్థులు వెళుతుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ15 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఉచిత, సిలిండర్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హత బట్టి రూ4 వేలు, రూ 6 వేలు,రూ 10 వేలు,రూ 15 వేలు కు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సహకార సంఘం అధ్యక్షులు వై ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, పి ఆర్ డి ఈ శేషయ్య, ఈ వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ దేవనబండ దశరథ రామిరెడ్డి, టిడిపి నాయకులు బత్తిన దేవేంద్ర, తిరుపాల్ నాయుడు,నునసారాళ్ళ రంగారెడ్డి, మహేష్ గౌడు, లింగనేని దొడ్డి రాముడు, దేవేంద్ర, రామారావు, నల్లగుండ్ల రవి, మునీంద్ర గౌడు,మరేళ్ళ వెంకటరాముడు, డివిఆర్, శివశంకర్, కొట్టాల వెంకట్రామ చౌదరి, బర్మా వీరేష్, మసాలా శీను, రాంపల్లి శ్రీనివాసులు, సోమశేఖర్ గౌడ్, గంగసాని మోహన్, తలారి శ్రీరాములు, తుగ్గలి వల్లే వెంకటేష్ బెస్త కృష్ణయ్య, యడవెలి తిమ్మప్ప, సత్య ప్రకాష్, చెన్నంపల్లి రామయ్య, కోటేష్ గౌడు, అక్బర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో.... ఘనంగా వైఎస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు

కర్నూల్ ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
కర్నూల్:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారి జన్మదిన వేడుకలు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి షర్మిలమ్మ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష మాట్లాడుతూ, ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకత్వానికి వైయస్ షర్మిలమ్మ గారు నిదర్శనమని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, విలువలతో రాజకీయాలకు అర్థం చెప్పే బలమైన నాయకురాలిగా ఆమె రాష్ట్ర రాజకీయాల్లో నిలిచారని ప్రశంసించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు, ప్రజాసేవను తన జీవన లక్ష్యంగా మలచుకున్న ధైర్యవంతమైన మహిళా నాయకురాలు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి తనయగా పాదయాత్రల ద్వారా ప్రజల నాడి పట్టిన నేతగా, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యంతో, ఎన్నో రాజకీయ అడ్డంకులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్న నాయకత్వం వైయస్ షర్మిలమ్మ గారి ప్రత్యేకత అని వైయస్ షర్మిలమ్మ గారికి ఆయురారోగ్యాలు, కీర్తి ప్రతిష్టలు, రాజకీయంగా మరిన్ని విజయాలు కలగాలని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆమె ఒక బలమైన శక్తిగా ఎదగాలని సుధాకర్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి ఓబిసి సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రియాజుద్దీన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు డబ్ల్యు సత్యరాజు, మాలిక్ భాష, కిషోర్, కేశవరెడ్డి, రవి, రంగస్వామి దస్తగిరి మహిళా కాంగ్రెస్ ఏ సలోమీ, బి సుమాంజలి మొదలగు వారు పాల్గొన్నారు






# ఐలవరంలో మేలుకొలుపు నగర సంకీర్తనలు ప్రారంభం

**గ్రామ క్షేమం కోసం గ్రామ నగర సంకీర్తనలు:-నగర సంకీర్తన కన్వీనర్ కొసనం భాస్కర వెంకటరమణ:-**

రేపల్లె ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
ధనుర్మాస ఉత్సవాలలో భాగంగాసమరసత నగర సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో ఐలవరం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నుండి ధనుర్మాస నగర సంకీర్తన కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి తొలిత ఆలయ ప్రధాన అర్చకులు దీవి రఘునాథ చక్రవర్తి ప్రభాత సేవ తిరుప్పావై గోత్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా నగర సంకీర్తన కన్వీనర్ కొసనం భాస్కర వెంకటరమణ మాట్లాడుతూ గ్రామ సంక్షేమం కోసం అనాదిగా ఆ స్వామి వారిని కీర్తిస్తూ గ్రామంలో మేలుకొలుపు నగర సంకీర్తనలు చేయడం జరుగుతుందన్నారు ధనుర్మాసంలో ఉదయాన్నే స్వామిని దర్శించి కీర్తించటం వల్ల పుణ్యం లభిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వణితపు నాగేశ్వరరావు జొన్నాదుల సాంబశివరావు, గుద్దంటి జగన్ మోహనరావు, చందలూరి సత్యనారాయణ జవ్వాది రమేష్ తదితరులు పాల్గొన్నారు




# 19న రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం



రేపల్లె ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం ఈనెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు అంశముతో బడ్జెట్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు చైర్ పర్సన్ కట్టమంగ సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు కావున కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు తగు సమాచారంతో సమావేశానికి హాజరు కావలసిందిగా కమిషనర్ కోరారు..

# ఇసుకపల్లి బేతపూడి రేపల్లె లలో గల. ఈనామ్ భూములను రెవెన్యూ దేవాదాయ సిబ్బంది సర్వే



రేపల్లె.. ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
బాపట్ల జిల్లా రేపల్లె మండలం ఇసుకపల్లి, బేతపూడి, రేపల్లె లో గల ఎండోమెంట్ సర్వీస్ ఈ నామ్ ల్యాండ్ ను రేపల్లె తహసీల్దార్ఎం శ్రీనివాసరావు ఎం శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బందితో ఎండోమెంట్ ఈవో మేక సాంబశివరావు. మండల సర్వే కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడమైనది...



# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు....

పత్తికొండ ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
తుగ్గలి:మండల పరిధిలోనే బొందిమడుగుల గ్రామంలో బుధవారము వ్యవసాయ అధికారులు నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలన్నారు అలాగే పంట మార్పిడి కూడా చేపట్టాలని తెలిపారు రైతుల అభివృద్ధి కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు రూ 20 వేలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సురేష్ బాబు, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, సర్పంచ్ సలహాదారుడు ప్రతాప్ యాదవ్ ,సొసైటీ డైరెక్టర్ మోహన్ ,రైతులు పాల్గొన్నారు.

## అఖిల భారతయువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో.... మత్తు పదార్థాల నియంత్రణ వాల్ పోస్టర్లను పత్తికొండ సిఐ జయన్న చేతుల మీదుగా ఆవిష్కరణ



పత్తికొండ ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
పత్తికొండ:మత్తు పదార్థాల నియంత్రణ వాల్ పోస్టర్లను పత్తికొండ సిఐ ఏ.జయన్న గారి చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐ జయన్న గారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో యువత డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని విద్య వైద్యం ఉద్యోగం వ్యాపారం వంటి విషయాలపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తు వైపు నడవాలని మాట్లాడడం జరిగింది అఖిల భారత యువజన సమైక్య జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య గారు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలని రాబోయే తరాలకు మార్గదర్శక నిలవాలని మారకద్రవ్యాలకు అలవాటు పడకూడదని మంచి చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు గారు అఖిల భారత యువజన సమైక్య మండల కార్యదర్శి అల్తా హుస్సేన్ సిపిఐ పందికోన శాఖ సెక్రెటరీ ఎన్ రవికుమార్ అఖిల భారత విద్యార్థి సమైక్య మండల కార్యదర్శి శివ చిన్నముని కొత్తపల్లి హనుమన్న హుస్సేన్ అఖిల భారతీయ యువజన సమైక్య పట్టణ కార్యదర్శి విజయ్ ఏ ఎస్ ఐ శివాజీ నాయక్ యువకులు పాల్గొనడం జరిగింది

## కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు, దళారులు దోచుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు



కొత్తూరు ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
కొత్తూరు:కొత్తూరు మండల పరిధిలోని మదనాపురం, రామకృష్ణాపురం, సోమరాజపురం, ఆకులతంపర పంచాయతీలలో జనసేన పార్టీ నిర్వహించిన "మన రైతన్న" ప్రోగ్రామ్ ద్వారా రైతులకు వరిసాగు గిట్టుబాటు ధర, తూకవ కొలత విషయంలో దళారులు మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు, కూటమి ప్రభుత్వంలో రైతులు శుభిక్షంగా ఉండాలని, జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ ప్రోగ్రాంలో కొత్తూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు దొంపాక జయరాజు, గొర్రెల చంటి, లోతుగెడ్డ తిరుపతి రావు, బైరెడ్డి సింహాచలం, పతివాడ విజయ్, సవర ఆదినారాయణ జనసేన మండల నాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు..

# గుండెపోటుతో రైతు మృతి.

ఎమ్మిగనూర్ ,పెన్ పవర్, డిసెంబర్ ,17 :
ఎమ్మిగనూరు మండలం గుడేకల్ గ్రామంలో పులికొండ (40) అనే రైతు బుధవారం తెల్లవారుజామున ఐదు గంటలకు ఆకస్మికంగా గుండెపోటుతో ఇంటి వద్దే మృతి చెందాడు. బోయ పులికొండ కు భార్య శారదా తో పాటు ఒక కుమార్తె శిరీషా (20) ఇద్దరు కుమారులు సిరినాద్ (13),శ్రీరామ్ (10)లు ఉన్నారు. కుమార్తె శిరీషాను కోసిగి మండలం వందగల్ గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు. కుటుంబ పెద్ద మృతి లోటు తీరనిదని గ్రామ వాసులు కన్నీరు పర్యాంతమయ్యారు. భార్య, పిల్లల ఆర్థనాధానాలను చూసి గ్రామ వాసులు, బంధువులు, చూపరులు కన్నీటిపర్యాంతరమయ్యారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం పట్ల దిక్కుతోచని స్థితిలో కుటుంబ్బీకులు ఉన్నారు. కుటుంబ్బీకులకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు .



## పనికావాలంటే పైసలు ఇవ్వాల్సిందే

# అనంతలో ఎంపీకి ఎమ్మెల్యే బేరం

**అనంతపురం, డిసెంబర్ 17, పెన్ పవర్:** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతోంది. ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. అభివృద్ధి పనులు జరిపిస్తున్నారు. కానీ అదే సమయంలో కొందరు ఎమ్మెల్యేల తీరు మాత్రం విమర్శలకు గురిచేస్తోంది. పనితీరు మార్చుకోవాలని ఎప్పటికప్పుడు నాయకత్వం హెచ్చరికలు జారీచేస్తోంది. కానీ కొందరి వైఖరిలో మార్పు రావడం లేదు. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారి నుంచి ఈ తరహా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాజాగా అనంతపురం జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే తీరుపై సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం నడుస్తోంది. కాంట్రాక్టు పనుల్లో కమీషన్ నిమిత్తం.. సొంత పార్టీ ఎంపీ పైనే ఎమ్మెల్యే ఒకరు గట్టిగానే డిమాండ్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. పెద్ద ఎత్తున బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. అయితే కేవలం సోషల్ మీడియాలోనే కాదు ఏకంగా ప్రభుత్వ అనుకూల మీడియాలో కథనం రావడం విశేషం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి ఎంపీ బంధువు ఏడు కోట్ల రూపాయల విలువైన పైపులైన్ పనుల టెండర్ను దక్కించుకున్నారు. అయితే ఆ పనులను తమకు అప్పగించాలని స్థానిక ఎమ్మెల్యే సదరు కాంట్రాక్టర్కు ఫోన్ చేసి బెదిరించినట్లు తెలుస్తోంది. లేదంటే 10 శాతం కమీషన్లు ఇచ్చుకోవాల్సిందేనని షరతు పెట్టినట్లు సమాచారం. అయితే ఈ విషయంలో ఎంపీ తోనే మాట్లాడుకోవాలని సదరు కాంట్రాక్టర్ సూచించినట్లు తెలుస్తోంది. దీంతో సదరు ఎమ్మెల్యే తమ్ముడు రంగంలోకి దిగారు. నేరుగా ఎంపీ తో మాట్లాడారు. తమ నియోజకవర్గంలో ఎవరు పనులు చేసినా 10 శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ ఎంపీ అయినందునే ధైర్యంతో ఈ పనులు చేయిస్తున్నానని చెప్పినా ఎమ్మెల్యే తమ్ముడు వినలేదు. ఎంపీ అయినా విడిచిపెట్టొద్దని తన సోదరుడు చెప్పాడని తిరిగి గట్టిగానే మాట్లాడాడట. అయితే ఈ పరిణామంతో ఎంపీ తీవ్ర కలత చెందారు. అధికార పార్టీగా ఉన్న తన విషయంలోనే అలా వ్యవహరిస్తారా? అంటూ నేరుగా హై కమాండ్ కు ఫిర్యాదు చేశారు. దీంతో టీడీపీ పెద్దలు సదరు ఎమ్మెల్యే కు ఫోన్ చేసి తలంటారు. అయినా సరే సదరు ఎమ్మెల్యే విడిచిపెట్టలేదట ఎంపీని. మరోసారి తమ్ముడు తో నేరుగా ఫోన్లో బెదిరింపులకు దిగారట. అయితే అధికార ఎంపీ, ఎమ్మెల్యేల పేరు లేకుండానే ఈ కథనం వచ్చింది. దీనిపై మంత్రి లోకేష్ కార్యాలయం సీరియస్ గా ఆరా తీస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఇలా ఎమ్మెల్యేలు వీధిన పడుతున్నారు. దీనిపై హై కమాండ్ దృష్టి పెట్టకపోతే ముమ్ముందు ఈ పరిణామాలు మరింత కృంగదీసే అవకాశం ఉంది.

# సమరానికి సై..

**ఏలూరు, డిసెంబర్ 17, పెన్ పవర్:**
గోదావరి జిల్లాల్లో సంక్రాతి పండుగ సందడి అప్పుడే మొదలైంది. పందెం రాయుళ్లు కోడి పందాలకు సిద్ధం అవుతున్నారు. ఈ సారి కోట్లలో పందాలు జరగడం ఖాయం అనే వాదన బలంగా వినిపిస్తుంది. ఎక్కడ ఎలా బరులు ఏర్పాటు చెయ్యాలి. ఎవరు ఎవరు సిండికేట్ గా ఉండాలి, వీఐపీలు, పందెం కాసే వారికి ఎలాంటి మర్యాదలు చెయ్యాలి, పందాలు నిర్వహణ ఎలా జరపాలనే అంశాలపై పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. పందెం రాయుళ్లను ఆకట్టుకునేందుకు వినూత్న ప్రయోగాలు, బహుమతులు ఏర్పాటు చేస్తున్నారు.పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే కోడిపందాలుకు తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, రాయలసీమ, తో పాటు కొంతమంది ఇతర దేశాల నుండి అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ పుల్ జోష్ మీద ఉంటాదని అంచనా వేస్తున్నారు. పందాలు కోసం కోడి పుంజులను రెడీ చేస్తున్నారు. సంవత్సరం నుండి మకాంలలో పందెం పుంజులను బలిష్టంగా తయారుచేస్తున్నారు. బాదం, జీడిపప్పు, కోడిగుడ్డు, వేట మాంసం, ఆకుకూరలు వేసి బలంగా మేపుతున్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయిస్తున్నారు. పందెం సమయంలో కోడి పుంజులకు గస రాకుండా ఉండేందుకు నీటి తొట్టెలో ఈత కొట్టిస్తున్నారు. కోళ్ళను పెంచలేని పందెం రాయుళ్లు మంచి జాతి పుంజులను మకాం దగ్గరకు వెళ్ళి పోటీ పడి మరీ కొంటున్నారు. గట్టిగా పోరాడే పుంజుల రేట్లు మామూలుగా లేవు. జాతి పుంజులు ఒక్కొక్కటి యాభై వేల నుండి రెండు లక్షలు వరకూ అమ్ముడుపోతున్నాయి. గత సంవత్సరం వైరెస్ , వ్యాధులతో కోళ్ళు మృత్యువాత పడ్డాయి. అందువల్ల ఈ సంవత్సరం వీటి డిమాండ్ బాగా పెరిగింది. భీమవరం, ఉండి, కాళ్ళ, వీరవాసరం, పాలకొల్లు, నర్సాపురం, తణుకు, తాడేపల్లిగూడెం, ఆచంట ప్రాంతాల్లో కోడి పందాలు జోరుగా సాగుతాయి. ఇప్పటికే ఈ ప్రాంతాల్లోని హొటల్ అన్ని పండగ పేరు చెప్పి అడ్వాన్స్ బుకింగ్ అయిపోయాయి. ఈ సంక్రాంతికి కోట్లలో పందాలు జరగడం ఖాయం. రూ .10, 25, 50 లక్షలు, కోటి రూపాయలు పందాలు వేసేందుకు సిద్ధం అవుతున్నారనే ప్రచారం పందెం రాయుళ్లు నుంచి వినిపిస్తుంది. ఏ సమయంలో ఏ పందెం వెయ్యాలి. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎలాంటి పుంజులను వదలాలి అనేది కొత్తగా ప్లాన్ చేస్తున్నారు. మామూలుగా కోళ్ళు రంగులు, జాతిని బట్టి పందాలు వేస్తారు. ఇప్పటికే కొంతమంది పందెం రాయుళ్లు కుక్కుటశాస్త్రాన్ని పాటించడం మొదలుపెట్టారు. గోదావరి జిల్లాల్లో పందెం రాయుళ్లు జోష్ తో ఈ సారి సంక్రాంతి మరింత సందడిగా మారనుంది.

## పవన్ కళ్యాణ్ కొత్త స్ట్రాటజీ..

## తమిళనాడు, కేరళలో ట్రైనింగ్..



**విజయవాడ, డిసెంబర్ 17, పెన్ పవర్:** ఉప్పాడ మత్స్యకారుల జీవనోపాధి పెంచేందుకు ఏపీ డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించిన సంగతి తెలిసిందే. వంద రోజుల ప్రణాళికను ప్రకటించిన పవన్ కళ్యాణ్.. అందుకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా ఉప్పాడ మత్స్యకారులకు కేరళ, తమిళనాడుల్లో శిక్షణ ఇప్పించారు. తమిళనాడు వెళ్లిన బృందానికి కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, ఆధునిక మార్కెటింగ్ వ్యవస్థలపై శిక్షణ అందించారు. అలాగే కేరళలో మోడల్ ఫిషింగ్ హార్బర్, అత్యాధునిక వలల తయారీపై ట్రైనింగ్ ఇచ్చారు. ఉప్పాడ తీర ప్రాంత సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఉప్పాడ తీర ప్రాంతంలోని మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓ సరికొత్త ఆలోచన చేశారు. ఇందుకోసం 100 రోజులు ప్రణాళిక ప్రకటించారు. ఈ ప్రణాళిక ప్రకారం ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు అధ్యయనం, అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా.. ఉప్పాడ మత్స్యకారులకు తమిళనాడు. కేరళ రాష్ట్రాలలో ట్రైనింగ్ అందించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలు అనుసరిస్తున్న టెక్నాలజీ సాయంతో.. ఉప్పాడ, కాకినాడ తీర ప్రాంత మత్స్యకారులకు వసతులు కల్పించేందుకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయనే దానిపై మత్స్యశాఖ అధికారులు అధ్యయనం జరుపుతున్నారు. అందులో భాగంగా మత్స్య సంపదతో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అధునాతన పద్దతులపై అధ్యయనం చేసేందుకు ఉప్పాడ మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు పంపించారు. డిసెంబర్ నెల 8వ తేదీన 60 మంది మత్స్యకారులు.. రెండు బృందాలుగా అక్కడకు వెళ్లారు. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం మీద రెండు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు ట్రైనింగ్ తీసుకున్నారు. అధునాతన కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, మార్కెటింగ్ వ్యవస్థల ఏర్పాటుపై శిక్షణ తీసుకున్నారు. అలాగే హార్బర్ల సందర్శన, హ్యాచరీల్లో చేపల గుడ్లు పొదిగించడం, వలల తయారీ తదితర అంశాల్లో వీరికి ట్రైనింగ్ ఇప్పించారు. తమిళనాడుకు వెళ్లిన మత్స్యకారులకు.. చెన్నైలోని మండపం వద్ద ఉన్న సి.ఎస్.ఎం.సి.ఆర్.ఐలో కృత్రిమ, సహజ పద్దతుల్లో సాగు చేస్తున్న కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్ గురించి శిక్షణ తరగతులు నిర్వహించారు. సముద్ర వనరుల దీర్ఘకాలిక సంరక్షణకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలను తెలియజేశారు. చేపల అమ్మకం, కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థ, మత్స్య సంపద గ్రేడింగ్, వేలం నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, సప్లై చైన్ వంటి అత్యాధునిక సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఇక కేరళ వెళ్లిన బృందానికి చేపలవేటలో సాంకేతిక మేళవింపు, స్థిరమైన ఆదాయార్జన, లాభదాయక విధానాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ పర్యటనల ద్వారా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అమలు చేస్తున్న అధునాతన విధానాలు, లాభాలపై ఉప్పాడ మత్స్యకారులకు అవగాహన కలిగిందని అధికారులు చెప్తున్నారు.

# కోనసీమలో మొసళ్ల భయం



**అమలాపురం, డిసెంబర్ 17, పెన్ పవర్:**
కోనసీమ లంక భూముల్లో మొసలి భయం తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. గోదావరి వరదల్లో కొట్టుకువచ్చిన మొసలి లంక భూముల్లోని నీటి మడుగుల్లో ఉండడంతో ఇప్పుడు లంక రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో కోనసీమ ప్రాంతంలో పంటకాలువల్లోకి కనిపించిన మొసలి సుమారు నెల రోజుల పాటు తీవ్ర భయాన్ని అయితే కలిగించింది. ఎట్టకేలకు బంధించిన అధికారులు రంపచోడవరం అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఇప్పుడు అయినవిల్లి లంక ప్రాంతంలో మొసలి తీవ్ర భయాందోళనలు సృష్టిస్తోంది.. ఈ ఏడాది ఆరుసార్లుకుపైగా గోదావరికి వరదలు పోటెత్తాయి.. సాధారణంగా వరదలకు పాములు, కొండచిలువలు, జింకలు ఇతరాత్ర జంతువులు వరద ప్రవాహానికి కొట్టుకువచ్చిన సందర్భాలు చాలానే ఉంటుంటాయి. అయితే ఇప్పుడు గోదావరి వరదలకు ఎక్కడి నుంచి కొట్టుకు వచ్చిందో తెలియదు కానీ ఓ మొసలి లంక నీటి మడుగుల్లో తిష్టవేసి భయపెడుతోంది. మూడు రోజుల క్రితం మొసలి జాడ లభ్యమైన నాటి నుంచి లంక భూముల్లో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కె.గంగవరం మండలాల సరిహద్దు ప్రాంతాల్లోని లంక భూముల్లో ఉన్న నీటి మడుగుల్లో మొసలి ఉందన్న వార్త స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రాంతంలో పశువులను మేపుకునేందుకు తరచూ రైతులు వస్తుంటారు. మరోపక్క ఉద్యాన పంటలు అయిన మొక్కజొన్న, కాయగూరల పంటలు పండిస్తుంటారు. ఈ నీటి మడుగుల్లో ఉన్న నీటిలో మొసలి సంచరిస్తుందని నిర్ధారణ అవ్వడమంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. అటు పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు కూడా ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ డీఎఫ్వో ప్రసాదరావు ఆధ్వర్యంలో మొసలిని బందించేందుకు సుమారు 10 ఎకరాలకుపైబడి ఉన్న నీటి మడుగుల్లో ట్రాప్ బోన్ ఏర్పాటు చేశారు. అయితే సోమవారం కూడా బోన్‌లో మొసలి చిక్కలేదు. మరోపక్క పి.గన్నవరం సీఐ ఆర్ భీమరాజు స్థానిక ఎస్సైతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. అయితే మొసలిని చూసేందుకు సమీప ప్రాంతాల నుంచి లంకలోకి చాలా మంది తరలివస్తుండడంతో వారిని నియంత్రించి అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. లంక భూముల్లో ఇటుక బట్టీల కోసం తవ్విన గుంతలే ఇప్పుడు నీటి మడుగులుగా మారాయి. ఇవి చాలా లోతులో నీటితో నిండి ఉండడం కనిపిస్తోంది. అయితే వారం రోజుల క్రితం అయినవిల్లి లంక ప్రాంతంలో ఓ మొసలి స్థానిక మత్స్యకారులకు కనిపించింది. తీవ్ర భయాందోళనలకు గురైన మత్స్యకారులు ఈ సమాచారాన్ని స్థానిక రైతులకు చేరవేశారు. రైతులు, కొంత మంది యువకులు కలిసి మొసలిని నిర్ధారించేందుకు గస్తీ కాశారు. నీటి మడుగు ఉన్న ప్రాంతంలో గట్టుమీద కొంత మంది యువకులకు కనిపించడంతో భయాందోళనలతో అటవీశాఖ అధికారులకు ఈసమాచారాన్ని తెలిపారు. అటవీశాఖ అధికారులు రంగ ప్రవేశం చేసి చెరువులో మొసలి ఉందన్న విషయాన్ని ధృవీకరించారు. నీటి మడుగుల్లో ఉన్నమొసలి ఒకటా లేక రెండా అన్న మీమాంస స్థానిక ప్రజలనుంచి వ్యక్తం అవుతోంది.. చాలా మంది ఈ నీటి మడుగుల్లో మరో మొసలి ఉందని స్థానిక యువకులు చెబుతున్నారు. అయితే దీనిని అటవీశాఖ అధికారులు మాత్రం ధృవీకరించలేదు..

# లగ్జరీ హొటల్ గా రుషికొండప్యాలెస్



**విశాఖపట్టణం, డిసెంబర్ 17, పెన్ పవర్:**
విశాఖపట్నం రుషికొండపై నిర్మించిన వివాదాస్పద భవనాలను లగ్జరీ హొటల్‌గా మార్చేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. టాటా గ్రూప్‌కు చెందిన ఇండియన్ హొటల్స్ కంపెనీ లిమిటెడ్ %×ఐజూ%–తాజ్ (గ్రూప్) , లీలా ప్యాలెస్ హొటల్స్ సహా లెమన్ ట్రీ, మహీంద్రా, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే హొటల్ గా ఉపయోగించడానికి సాధ్యమా కాదా అన్నదానిపై కొన్ని అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు చర్చలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం వివిధ ఆప్షన్లను ఖరారు చేసిన తర్వాత తమ సిఫారసులను ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ముందు ఉంచనుంది. ఈ భవనాలను పర్యాటక రంగంలో ఆదాయ వనరుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం సమావేశం అయిన మంత్రుల బృందం .. మరోసారి సమావేశం తర్వాత సిఫారసులు సమర్పించే అవకాశం ఉంది. రుషికొండ భవనాలను లగ్జరీ హొటల్‌గా అభివృద్ధి చేయాలని పలు ప్రముఖ హొటల్ చైన్‌లు ప్రతిపాదనలు సమర్పించాయి. టాటా గ్రూప్ , లీలా ప్యాలెస్, లెమన్ ట్రీ, మహీంద్రా హాలిడేస్, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును చేపట్టడానికి ఆసక్తి వ్యక్తం చేశాయి. అయితే, ప్రాజెక్టు వాణిజ్య సాధ్యత, పర్యావరణ అనుమతులు, నిర్మాణ ఖర్చులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలపై కొన్ని సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ అంశాలపై ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి. కొన్ని సంస్థలు పూర్తి స్థాయి లగ్జరీ రిసార్ట్‌గా మార్చాలని, మరికొన్ని మైస్ అంటే మీటింగ్స్, ఇన్‌సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచిస్తున్నాయి వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రుషికొండపై సుమారు రూ.450 కోట్లతో ఈ భవనాలు నిర్మించారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నిర్మాణం జరిగినా, పర్యావరణ ఉల్లంఘనలు, ధన దుర్వినియోగం ఆరోపణలతో వివాదాస్పదమయ్యాయి. 2024 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ భవనాల భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవడానికి ఆగస్టు 2025లో మంత్రుల బృందం ను ఏర్పాటు చేసింది. అక్టోబర్ 2025లో ప్రజల నుంచి, సంస్థల నుంచి సూచనలు కోరగా పలు ప్రతిపాదనలు వచ్చాయి. అందులో అంతర్జాతీయ కాన్సులేట్‌లు, పర్యాటక హబ్, వెడ్డింగ్ డెస్టినేషన్ వంటి ఐడియాలు ఇచ్చారు. ప్రస్తుతం భవనాలు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధీనంలో ఉన్నాయి. వీటి కోసం భారీగా ఖర్చు పెట్టినందున దానికి తగ్గ ఆదాయం వచ్చేలా చూడాలని .. టూరిజంకు ఆర్థిక లాభం ఉండాలని మంత్రుల బృందం ప్రయత్నిస్తోంది.

# చంద్రబాబు మారినట్టేనా
# ఏమైంది.. ఆ నాటి దూకుడు



**విజయవాడ, డిసెంబర్ 17, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995 నాటి నుంచి 2025 వరకూ ఏ మాత్రం రాజకీయంగా మారలేదు. ఆయన రాజకీయ నిర్ణయాలను వేగంగా తీసుకోలేకపోతున్నారని సొంత పార్టీ నేతలే అంటుంటారు. వేగంగా నిర్ణయాలు తీసుకోకపోవడం ఒకరకంగా చంద్రబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అలాగే అనేక సార్లు టీడీపీ ఓటమి పాలయింది. అయినా సరే చంద్రబాబు నాయుడు వ్యవహారశైలిలో మార్పు రాలేదు. గతంలో తక్కువ నియోజకవర్గాలు ఉన్నప్పుడు అదే తీరు. ఇప్పుడు 98 శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చినప్పటికీ అదే రకంగా వ్యవహరిస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు స్వతహాగా పార్టీ పరంగా క్విక్ డెసిషన్ తీసుకోలేరు. ఇందుకు ఉదాహరణ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వర్సెస్ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మధ్య చిచ్చు చల్లారలేదు. ఎన్ని సార్లు వార్నింగ్ లు ఇచ్చినా తిరువూరు పంచాయతీకి తెరపడలేదు. తాజాగా వరుస పోస్టులతో ఎంపీ వర్గానికి ఎమ్మెల్యే కొలికపూడి నిద్రలేకుండా చేస్తున్నారు. ఇటీవల కొలికపూడి ఓ మహిళతో ఉన్న ఫోటోను టిడిపి నేతలు విడుదల చేయడం టిడిపి సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. కౌంటర్ గా ఇద్దరు నేతల ఫోటోలను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పోస్టు చేశారరు. తిరువూరుకు చెందిన బుడ్డయ్య , చెరుకూరి రాజేశ్వరరావులు మహిళలతో ఉన్న ఫోటోలను విడుదల చేసిన కొలికపూడి రాజేశ్వరరావు ఇల్లు కూడా చూస్తారా...? అంటూ పోస్టులు పెట్టారు. దీంతో కొలికపూడి పై ఎంపీ చిన్ని వర్గం రగిలిపోతుంది. ఏఐ ఫోటోలు విడుదల చేశారంటూ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మండిపడుతుంది. మరొకవైపు నెల్లూరుతో పాటు మిగిలిన ప్రాంతాల్లో వైసీపీ నేతలను పార్టీలో చేర్చుకోవడంపై కూడా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది కాలం కూడా లేని పదవుల కోసం ఇతర పార్టీల నుంచి నేతలను తీసుకు వచ్చి అప్పటి వరకూ పనిచేసిన వారికి ఇబ్బందులు పెడతారా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది. గతంలో వైఎస్ జగన్ కూడా ఇలాగే చేసి సొంత పార్టీ క్యాడర్ నుంచి అసంతృప్తిని ఎదుర్కొన్నారు. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ కొందరు టీడీపీ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు మరో మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ సమయంలో వైసీపీ నుంచి నేతలను అరువు తెచ్చుకుని తమపై రుద్దుతారా? అని నెట్టింట తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద నాటికి.. నేటికి చంద్రబాబు రాజకీయ నిర్ణయాల్లో మాత్రం మార్పు లేదన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట.

# టీ20 ర్యాంకింగ్స్‌లో వరుణ్ చక్రవర్తే నెంబర్ 1.. కెరీర్ బెస్ట్ రేటింగ్ నమోదు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత స్పిన్ సంచలనం వరుణ్ చక్రవర్తి తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచుల్లో రెండేసి వికెట్లు పడగొట్టిన అతడు, కెరీర్‌లోనే అత్యుత్తమ రేటింగ్ పాయింట్లను అందుకున్నాడు. తాజాగా వరుణ్ చక్రవర్తి ఖాతాలో అదనంగా 36 రేటింగ్ పాయింట్లు చేరడంతో మొత్తం 818 పాయింట్లతో నెంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీ (699) కంటే వరుణ్ 119 పాయింట్ల ఆధిక్యంలో ఉండటం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న దక్షిణాఫ్రికా సిరీస్‌లో అద్భుతంగా రాణిస్తున్న యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా నాలుగు స్థానాలు ఎగబాకి 16వ ర్యాంకుకు చేరుకున్నాడు. బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్‌లోనూ భారత యువ ఆటగాళ్లు సత్తా చాటుతున్నారు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 ర్యాంకును నిలబెట్టుకోగా, తిలక్ వర్మ నాలుగో స్థానానికి చేరుకున్నాడు. దీంతో టీ20 ప్రపంచ కప్ 2026 నాటికి ఇద్దరు భారత బ్యాటర్లు టాప్ 5లో స్థానం సంపాదించారు. ఆల్‌రౌండర్ల జాబితాలో పాకిస్థాన్‌కు చెందిన సైమ్ అయూబ్ అగ్రస్థానంలో ఉండగా, భారత్ నుంచి హార్దిక్ పాండ్యా (4), అక్షర్ పటేల్ (9) టాప్ 10లో ఉన్నారు. శివమ్ దూబే నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 16వ ర్యాంకుకు చేరుకున్నాడు.

# ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్లకు కష్టకాలం.. ఐపీఎల్‌లో అందరూ అన్ సోల్డ్.. పాకిస్థాన్ లీగ్‌లోనూ నో ఛాన్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్లకు ఐపీఎల్ 2026 మినీ వేలంలో తీవ్ర నిరాశ ఎదురైంది. మంగళవారం (డిసెంబర్ 16) జరిగిన మినీ ఆక్షన్ లో ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్లు ఒక్కరు కూడా వేలంలో అమ్ముడుపోలేదు. మొత్తం ఆక్షన్ లోకి 10 మంది ప్లేయర్లు వచ్చారు. వీరిలో చాలామందికి ఐపీఎల్ లో ఆడిన అనుభవం ఉంది. అయినప్పటికీ ఒక్కరినీ కూడా ఏ ఫ్రాంచైజీ తీసుకోవడానికి ఆసక్తి చూపించలేదు. రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్-ఉల్-హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్హాక్ ఫరూఖీ, గుల్బాదిన్ నాయబ్, వకార్ సలాంఖీల్, సెదిఖుల్లా అటల్, కైస్ అహ్మద్, వాహీదుల్లా జద్రాన్, అరబ్ గుల్ మోమండ్ ఈ ఈ లిస్ట్ లో ఉన్నారు. రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్-ఉల్-హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్హాక్ ఫరూఖీ, గుల్బాదిన్ నాయబ్ లాంటి టాప్ ఆఫ్ఘన్ ఆటగాళ్లు వేలంలో ఖచ్చితంగా అమ్ముడుపోతారనుకుంటే ఫ్రాంచైజీలు వీరికి బిగ్ షాక్ ఇచ్చారు. రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, గజన్‌ఫర్, అజమాతుల్లా ఓమార్జాయి మాత్రమే 2026 ఐపీఎల్ సీజన్ ఆడనున్నారు. గుజరాత్ టైటాన్స్ తరపున రషీద్ ఖాన్.. చెన్నై సూపర్ కింగ్స్ తరపున నూర్ అహ్మద్, పంజాబ్ తరపున ఓమర్జాయ్, ముంబై తరపున గజన్‌ఫర్ ముంబై తరపున ఆడతారు. ఈ నలుగురు ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్లను ఆయా ఫ్రాంచైజీలు 2026 ఐపీఎల్ మినీ ఆక్షన్ ముందు రిటైన్ చేసుకున్నాయి. ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్లకు ఇప్పుడు కొత్త సమస్య వచ్చి చేరింది. సాధారణంగా ఐపీఎల్ లో అన్ సోల్డ్ గా మిగిలిపోయిన ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ లో ఆడుతూ డబ్బులు సంపాదించుకుంటారు. అయితే ఇప్పుడు ఆఫ్ఘన్ క్రికెటర్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు అనుమతి లేదు. రాజకీయ కారంలా వలన ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు పాకిస్థాన్ వెళ్లి మ్యాచ్ లు ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. రెండు నెలల క్రితం



ఆఫ్ఘనిస్తాన్ దేశంలోని ఉర్గున్ జిల్లాలో జరిగిన సరిహద్దు దాడుల్లో ముగ్గురు స్థానిక క్రికెటర్లు మరణించడంతో పాకిస్తాన్‌తో మ్యాచ్ లు రద్దు చేసుకుంది. దీంతో ఓ వైపు ఐపీఎల్ లో నిరాశ మిగిలిన ఆఫ్ఘన్ ప్లేయర్లకు పాకిస్థాన్ సూపర్ లీగ్ లో ఆడే ఛాన్స్ లేదు. పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన దాడిలో పాక్టికా ప్రావిన్స్‌లోని ఉర్గున్ జిల్లాకు చెందిన క్రికెటర్లు చనిపోయినందుకు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ బాధాకరమైన సంఘటనకు నిరసనగా అలాగే చనిపోయినవారికి గౌరవ సూచకంగా నవంబర్ చివర్లో పాకిస్తాన్‌తో ఆడాల్సిన ట్రై సిరీస్ నుండి ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తప్పుకోవాలని నిర్ణయించింది. ఈ విచారకర సంఘటన తర్వాత పాకిస్థాన్ లో గానీ పాకిస్థాన్ పై మ్యాచ్ లు ఆడేందుకు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు సిద్ధంగా లేదు.

## స్క్వాడ్‌లోకి ఇంగ్లాండ్ పవర్ హిట్టర్: భయపెడుతున్న సన్ రైజర్స్ బ్యాటింగ్.. 350 కొట్టేస్తామంటున్న ఫ్యాన్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఎలాంటి పవర్ హిట్టర్ లు ఉన్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హైదరాబాద్ జట్టుకు బ్యాటింగే బలం. బౌలింగ్ లో అంత బలంగా కనిపించకపోయినా బ్యాటింగ్ లో మాత్రం దుమ్మురేపుతారు. చివరి రెండు సీజన్ లో బ్యాటర్లు ఎంత విధ్వంసం సృష్టించారో అందరికీ తెలిసిన విషయమే. దుర్భేధ్యమైన బ్యాటింగ్ తో ప్రత్యర్థులను దడ పుట్టించిన సన్ రైజర్స్ జట్టులో మరో పవర్ హిట్టర్ చేరాడు. ఇంగ్లాండ్ విధ్వంసకర వీరుడు లియామ్ లివింగ్ స్టోన్ సన్ రైజర్స్ జట్టులో చేరడంతో కమ్మిన్స్ సేన మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో లివింగ్‌స్టోన్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ రూ.13 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేశారు. మంగళవారం (డిసెంబర్ 16) అబుదాబి వేదికగా జరుగుతున్న మినీ వేలంలో మొదట అన్ సోల్డ్ గా మిగిలిపోయిన ఈ ఇంగ్లాండ్ వీరుడు.. చివర్లో భారీ ధరకు అమ్ముడుపోయాడు. దీంతో ఇప్పుడు సన్ రైజర్స్ ఫ్యాన్స్ తమ జట్టు ప్లేయింగ్ 11 ప్రకటిస్తున్నారు. ఓపెనర్లుగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఉన్నారు. హెడ్, అభిషేక్ 2026 ఐపీఎల్



లో మోస్ట్ డేంజరస్ ఓపెనింగ్ జోడీ. మూడో స్థానంలో సూపర్ ఫామ్ లో ఉన్న టీమిండియా క్రికెటర్ ఇషాన్ కిషాన్ బ్యాటింగ్ చేయనున్నాడు. టీమిండియా ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి నాలుగో స్థానంలో బరిలోకి దిగుతాడు.

క్లాసన్, లివింగ్ స్టోన్ రూపంలో మిడిల్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది. గత సీజన్ లో సత్తా చాటిన అనికేత్ వర్మ ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కట్, పాట్ కమ్మిన్స్ ఫాస్ట్ బౌలర్లుగా ఉండడం ఖాయం. ఏకైక స్పిన్నర్ గా జీషాన్ అన్సారీ జట్టులో ఉంటాడు. ఫాస్ట్ బౌలర్ శివమ్ మావి ఇంపాక్ట్ ప్లేయర్ గా ఆడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు సీజన్ లలో బ్యాటింగ్ లో పరుగుల వరద పారించిన హైదరాబాద్ జట్టుకు లివింగ్ స్టోన్ చేరడంతో ఈ సారి తమ జట్టు 350 పైగా కొడుతుందని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. జట్టులో టాప్-6 బ్యాటర్లు అందరూ కూడా అంతర్జాతీయ క్రికెట్ ఆడిన వారే కావడం విశేషం.

బాంధవి శ్రీధర్ కలలు కనే షూట్ అందం మరియు కళాత్మక తను మిళితం చేస్తుంది



# ప్రదీప్ రంగనాథన్.. మళ్లీ అదే రూట్లో..



తమిళ ఇండస్ట్రీలో సెన్సేషన్ క్రియేట్ చేసిన పేరు ప్రదీప్ రంగనాథన్. ‘లవ్ టుడే’ సినిమాతో ఒక్కసారిగా సౌత్ ఇండియా మొత్తం తన వైపు చూసేలా చేసుకున్నాడు. ఆ సినిమాతో దర్శకుడిగా, హీరోగా డ్యూయల్ రోల్ లో అద్భుతమైన విజయాన్ని అందుకున్నాడు. అయితే ఆ తర్వాత దర్శకత్వాన్ని పక్కన పెట్టి పూర్తిగా నటనపైనే ఫోకస్ పెట్టాడు. ఇప్పుడు మళ్ళీ తన పాత రూట్ లోకి వచ్చి డైరెక్షన్ చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది.

లవ్ టుడే తర్వాత ప్రదీప్ హీరోగా బిజీ అయిపోయాడు. డ్రాగన్, డ్యూడ్ వంటి సినిమాలతో వరుస విజయాలను అందుకున్నాడు. ఎల్ఐకే అనే సినిమా కూడా త్వరలోనే రానుంది. కేవలం దర్శకుడిగానే కాకుండా, ఒక పక్కా కమర్షియల్ హీరోగా కూడా తాను పనికివస్తానని ఈ సినిమాలతో నిరూపించుకున్నాడు. కానీ అభిమానులు మాత్రం ఆయనలోని దర్శకుడిని చాలా మిస్ అవుతున్నారు. అప్పట్లో చిన్న సినిమాగా వచ్చిన లవ్ టుడే బాక్సాఫీస్ దగ్గర ఏకంగా 100 కోట్లు వసూలు చేసింది. యూత్ పల్స్ పట్టుకోవడంలో ప్రదీప్ కు ఉన్న టాలెంట్ ఏంటో ఆ సినిమా చూపించింది. తన బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్టుగా కథను రాసుకుని, దాన్ని తెరకెక్కించే విధానం ప్రేక్షకులకు బాగా నచ్చింది. అందుకే ఇప్పుడు మళ్ళీ ఆయన మెగా ఫోన్ పడితే చూడాలని ఆశపడుతున్నారు. లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం ప్రదీప్ రంగనాథన్ మళ్ళీ ఏజీఎస్ బ్యానర్ లో సినిమా చేయబోతున్నాడు. లవ్ టుడే సినిమాను నిర్మించింది కూడా వీరే కావడం విశేషం. ఈ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ మళ్ళీ రిపీట్ కాబోతోంది. ఈ సినిమాలో కూడా ప్రదీప్ హీరోగా నటిస్తూనే, దర్శక త్వం బాధ్యతలు కూడా చేపట్టబోతున్నాడు. సాధారణంగా దర్శకులు హీరోలుగా మారిన తర్వాత డైరెక్షన్ వైపు చూడటం చాలా అరుదు. నటనలో వచ్చే క్రేజ్, రెమ్యూనరేషన్ చూసి అక్కడే సెటిల్ అయిపోతారు. కానీ ప్రదీప్ మాత్రం అలా కాకుండా మళ్ళీ కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం బాధ్యతలు తీసుకోవడం నిజంగా సాహసమే. తన విజన్ ను తానే స్వయంగా తెరకెక్కిస్తే అవుట్ పుట్ ఇంకా స్ట్రాంగ్ గా ఉంటుందని ఆయన నమ్ముతున్నట్లున్నాడు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, 2026లో ఈ సినిమాను విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని టాక్. లవ్ టుడే లాంటి మ్యాజిక్ ను మరోసారి రీ క్రియేట్ చేయడానికి ప్రదీప్ సిద్ధమవుతున్నాడు. వరుసగా నటుడిగా హిట్లు కొట్టిన ప్రదీప్, ఈసారి దర్శకుడిగా ఎలాంటి సంచలనం సృష్టిస్తాడో చూడాలి.



టాలీవుడ్ నటి రాశి సింగ్ తీవ్రమైన శైలి మరియు విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com